క్లుప్తంగా

పాఠశాలకు వితరణ



వాటర్ ప్యూరిఫైర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: వెంకన్నగారిపేట ప్రాథమికోన్నత పాఠశాలకు గురువారం ఉపసర్పంచ్ పాదిలాపు లక్ష్మీకామరాజు వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు. దీనిని సర్పంచ్ నేతింటి యమున ప్రారంభించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వెంకన్న ఆలయానికి రూ.లక్షన్నర విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని డీసీసీబీ కాలనీలో భూ సమేత వేంకటేశ్వర ఆలయంలో స్వామివారికి బంగారు కిరీటం ఏర్పాటు చేసేందుకు రూ.లక్ష, అమ్మవార్లకు వెండి నిమిత్తం రూ.50వేలను కొండవీటి అన్నాజీరావు, గీత దంపతులు విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపాలాచార్యులు పాల్గొన్నారు.

షిరిడీ సాయికి అలంకరణ



అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్ : పట్టణంలోని జెడ్పీ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలో షిరిడిసాయి ఆధ్యాత్మిక ధ్యాన మందిరం ఆధ్వర్యంలో స్వామివారిని జాతీయ జెండాతో అలంకరించారు. అనంతరం 50 అడుగుల పొడవైన జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో అర్చకులు పెంట కిరణ్‌శర్మ, శ్రీనివాస్ శర్మ, భాస్కర భట్ల శ్రీరామశర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మోటార్ల చోరీలతో ఆందోళన



లక్ష్ముడిపేటలో మోటార్ కాయిల్ చోరీ చేసిన దుండగులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో పలు గ్రామాల్లో వరుస చోరీలు రైతులను, విద్యుత్ అధికారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. సంత సీతారాంపురం, జరజాం, ఓలేటి అగ్రహారం, పొన్నాడ, భగీరథపురం, దుప్పలవలస, తోట పాలెం గ్రామాల్లో ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు, కాయల్లు ఎక్కువగా చోరీ జరుగుతున్నాయి. కేశవరావుపేట, లక్ష్ముడిపేట, ఇబ్రహింబాద్ వంటి ప్రాంతాల్లో విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు పట్టుకుపోతున్నారు. 15 వ్యవసాయ మోటార్ల కాయల్లు, సబ్ మెర్సిబుల్ మోటార్లు సైతం చోరీకి గురవుతున్నాయి. వీటిలోని పాత రాగి తీగెలను కేజీ రూ.750కు స్క్రాప్ షాపుల్లో విక్రయిస్తున్నారని, తాము మాత్రం రూ.30 వేలు పెట్టి కొత్త మోటార్ కొనాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చోరీ చేసేవారికి రాగి తీగల అమ్మకం ద్వారా రూ.5 వేలు వస్తుందని, కొత్తది ఏర్పాటు చేయాలంటే రూ.2.50 లక్షలు వెచ్చించాల్సి వస్తోందని సిబ్బంది చెబుతున్నారు. ఫిర్యాదులు ఆధారంగా కేసులు నమోదు చేసి చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వజ్రపుకొత్తూరు తహసీల్దార్ పి.బాల హెచ్చరించారు. గురువారం పాతటెక్కలి ఎస్సీ కాలనీకి ఆనుకుని ఉన్న సర్వే నెం.210/5బిలో వంశధార కాలువ ఆక్రమణలకు గురైందని, పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో ఆమె గురువారం ఉప తహసీల్దార్ వి.గిరిరాజ్, మండల సర్వేయర్ కె.తిరుపతిరావుతో వచ్చి కాలువ పరిసరాలను పరిశీలించారు. 210/5బీలో ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారికి వంశధార కాలువకు మధ్యన ఉన్న గోర్జీ భూమి తమదేనంటూ, దానిని అప్పగించాలని యగళ్ల సతీష్, నారాయణ మూర్తి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడంతో రెవిన్యూ అధికారులు వచ్చి రికార్డులను పరిశీలించారు. కాలువ గట్లు ఆక్రమించి ఉన్నందున వాటిని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

త్రివర్ణ శోభ

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు గురువారం అంబరాన్నంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు, వీరులు, దేశభక్తుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం పాతబస్టాండ్/పీఎన్‌కాలనీ: జెండా ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



శ్రీకాకుళం న్యూకాలనీ: గుజరాతీపేటలోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యు రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో..



శ్రీకాకుళం న్యూకాలనీ : కొయ్యాం జూనియర్ కళాశాలలో విద్యార్థినికి బహుమతి ప్రదానం



శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్ కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో స్వాతంత్ర వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: జామీయా మసీదు వద్ద జెండా పండుగ



శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా సైనిక సంక్షేమాధికారి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం రూరల్: నైరా గ్రామంలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్



శ్రీకాకుళం రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపీపీ అంబటి నిర్మల



శ్రీకాకుళం రూరల్:పెదపాడులోని జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి



శ్రీకాకుళం కల్చరల్: తెలుగు బాప్టిస్టు చర్చి వద్ద..



శ్రీకాకుళం రూరల్: జాతీయ జెండాతో చిన్నారులు



శ్రీకాకుళం న్యూకాలనీ: శార్వాణీ స్కూల్లో జెండా వందనంలో పాల్గొన్న అంధవరపు సూరిబాబు, సురంగి మోహనరావు, అంజనేయులు



గార: జిల్లా జైలులో జెండా ఎగురవేస్తున్న జైలు అధికారులు



శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



గార: తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ) : జ్యోతిరావుపూలే పార్కులో జెండా ఎగురవేస్తున్న బీసీ సంఘ నేతలు



అరసవల్లిలో ఆదిత్య ఆర్చరీ అకాడమీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏఎస్పీ ప్రేమకాజల్



జి.సిగడాం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురువేస్తున్న ప్రజాప్రతినిధులు



గార: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో బుద్ధా స్కూల్ విద్యార్థులు



శ్రీకాకుళం: రిమ్స్‌లో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకుంటున్న సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ ఆర్.ఉష



జి.సిగడాం: మాజీ సైనికుడు బొడ్డేపల్లి ఆనందరావు (1971 యుద్ధంలో పాల్గొన్నారు)ను సన్మానిస్తున్న దవళపేట గ్రామస్తులు



ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ జి.గోవిందనాయుడు



శ్రీకాకుళం అర్బన్: లయన్స్‌క్లబ్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ బొడ్డేపల్లి సురేష్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ హర్షవల్లి ప్రతినిధులు



ఎచ్చెర్ల: లావేరు మండలం బయ్యన్నపేటలో పిరమిడ్ ఆకారంలో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



రణస్థలం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు, ఎంపీపీ రజిని



రణస్థలం: నెలివాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జై భీమ్-భారత్ యువజన సంఘం సభ్యులు



శ్రీకాకుళం అర్బన్: ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



జి.సిగడాం: దవళపేట ఎంపీపీ పాఠశాలలో మొక్కలు నాటుతున్న నాయకులు, ఉపాధ్యాయులు



శ్రీకాకుళం అర్బన్: ఐసీడీఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పీడీ శాంతిశ్రీ తదితరులు



ఎచ్చెర్ల క్యాంపస్: బీఆర్ఏయూ ఉద్యోగి చిన్నికృష్ణకు అవార్డు అందజేస్తున్న వీసీ రజిని



ఎచ్చెర్ల క్యాంపస్: ఆర్‌జీయూకేటీ ఎస్ఎంపురం క్యాంపస్‌లో నిర్వహించిన వాకింగ్ పోటీలో పాల్గొన్న అధికారులు



ఎచ్చెర్ల క్యాంపస్ : ఎచ్చెర్ల ఆర్మ్‌డ్ రిజర్వ్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అదనపు ఎస్పీ ప్రేమ్‌కాజల్



ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీశివానీ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.బయ్యన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కోత ఉంటుందన్నారు. ఎచ్చెర్ల, అనతిమిత్ర టౌన్ షిప్ ప్రాంతాల్లో కోత అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. కొయ్యాం ఫీడర్ పరిధిలోని సంతసీతారంపురం, జరజాం, చినరావుపల్లి, తంగివానిపేట, గొలివివానిపేట ప్రాంతాల్లో సైతం ఇదే సమయంలో విద్యుత్ కోత ఉంటుందని తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, లైన్లుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తామన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ఎచ్చెర్ల క్యాంపస్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పొన్నాడ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన మెరిట్ విద్యార్థులకు స్థానిక నాయకుడు అల్లు తులసీరావు నగదు బహుమతి గురువారం అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన లక్ష్మీమానస, బలగ ఇందులకు రూ.1000, ద్వితీయ స్థానంలో నిలిచిన ఉదయ్‌కుమార్, సాదు లాస్యకు రూ.500 చొప్పున అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, తోటి విద్యార్థులు అభినందించారు.

వెలమ సంక్షేమ సంఘానికి స్థలం కేటాయించాలి

శ్రీకాకుళం: రాష్ట్రంలో 50 లక్షల జనాభా కలిగిన వెలమ సామాజికవర్గానికి విశాఖలో సంక్షేమ భవనం నిర్మించేందుకు రెండెకరాల స్థలం కేటాయించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లగుడు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి జి.మన్మధరావు కోరారు. ఈ మేరకు గురువారం విశాఖపట్నం వచ్చిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి సత్యం, వరుదు రాజ్‌కుమార్, రెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక బాపూజీ కళామందిర్‌లో సాంస్కృతిక మండలి, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య ఆధ్వర్యంలో దేశభక్తి గీతాల నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థులు పుష్పాంజలి, బెహరా మనోవికాస కేంద్రం చిన్నారుల దేశభక్తి గీతం, సాయి విద్యామందిర్ చిన్నారుల వేణుగాణ సమ్మోహనం, ఆర్‌సీఎం లయోలా పాఠశాల విద్యార్థులు వందేమాతరం, జోష్ శివ వెస్టన్ డ్యాన్సు స్కూల్ వందేమాతరం, కూచిపూడి డ్యాన్సు అకాడమీ తన్మయ గ్రూపు, ఏవీఎస్ఎంస్కూల్ రైతన్నకు స్వాగతం తదితర గీతాలతో అలరించారు. దేశభక్తి ఉట్టిపడేలా చిన్నారులు ప్రదర్శనలు చేసి కరతాళ ధ్వనులు అందుకున్నారు. ముందుగా డీఈవో, అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనలు ప్రారంభించారు. కార్యక్రమంలో పర్యాటకశాఖాధికారి నారాయణరావు, నృత్య దర్శకురాలు నీరజ, డీపీఆర్‌వో కె.చెన్నకేశ్వరరావు, డివిజినల్ పీఆర్‌వో బాల్ మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల దేశభక్తి నృత్య రూపకం

సైనికుల వేషధారణలో చిన్నారులు

ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

సంప్రదాయ వస్త్రధారణతో నృత్యం చేస్తున్న విద్యార్థినులు